ప్రజాశక్తి

బుధవారం 4 డిసెంబర్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

జోరు వాన

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశించకుండా నిలుపుదల చేసినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి వంశీకష్ణారెడ్డి తెలిపారు. బుధవారం పరిస్థితిని పరిశీలించిన తర్వాత పర్యాటకులను అనుమతించనునట్లు చెప్పారు. ఎస్ఐ ఆర్.సుమన్ భైరవకోనను సందర్శించి ముందు జాగ్రత్త చర్యగా ఏ.కొత్తపల్లి వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. భైరవకోనకు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు.

భారీవర్షం కారణంగా సిఎస్‌పురం, కోవిలంపాడు గ్రామాలలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సిఎస్‌పురం ఎస్సీ కాలనీలో పలువురి గహాలలోకి నీరు చేరింది. కోవిలంపాడు గ్రామంలో చెరువుకు వెళ్లే నీళ్ల కాలువ కట్ట కోసుకుపోయి పలువురు గహాలలోకి నీరు చేరింది. గ్రామ సచివాలయం చుట్టూ రెండు అడుగుల లోతులో నీరు నిలిచిపోయింది. దీంతో సచివాలయ సిబ్బంది సాయంత్రం ఐదు గంటల వరకు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. జాతీయ హైవే రోడ్డు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ చెరువుకు నీరు చేరే కాలువపై చిన్న చిన్న పైపులు మాత్రమే వేసి రోడ్డు వేయడంతో వర్షం వచ్చినప్పుడు కాలువ కట్ట తెగిపోయి వర్షం నీరు గహాలలోకి చేరి ఇబ్బంది పడాల్సి వస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు.

– నాగులుప్పలపాడులో తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా పొగాకు, మిర్చి పంటలు నీటమునిగాయి. ఈ వర్షం ఇంతటితో పోతే పెద్దగా నష్టం ఉండదని, లేకుంటే పూర్తిగా దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. నాగులుప్పలపాడు–తిమ్మాపురం మధ్యలో ఉన్న కొత్తకోట వాగు, హనుమాపురం వాగులు పొంగిపొర్లి ప్రవహించాయి. చదలవాడ రామన్న చెరువు కట్ట తెగి 216 జాతీయ రహదారిపై నీరు ప్రవహించడంతో పాటు ఎస్‌టి కాలనీలోకీ వర్షపు నీరు చేరింది.

పారిశ్రామిక ప్రగతికి ప్రణాళికలేవీ.?

(మొదటిపేజీ తరువాయి)

వద్ద పరిశ్రమల కేంద్రం ఏర్పాటు వ్యవహారం తెరపైకి వచ్చింది. రాష్ట్రం చీలాక అసెంబ్లీలో రాజధాని బిల్లుతో పాటు జిల్లాల వారీగా చేపట్టే ప్రాధాన్యత ప్రాజెక్టుల్లో దొనకొండను ప్రకటించారు. ఇక్కడా పాతిక వేల ఎకరాల్లో పరిశ్రమలు పెట్టాలని ప్రతిపాదించారు. ఇక్కడా అదే తంతు నడిచింది. ఆరంభంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం సాగింది. ఎక్కడెక్కడ నుంచో వచ్చి భూములు కొన్నారు. మోసపోయారు. మళ్లీ అమ్మేసుకుని వెళ్లిపోయారు. ఇక్కడ హెలికాప్టర్ల ఫ్యాక్టరీలు, విమానాశ్రయం అభివృద్ధి, ఇతర అనేక పరిశ్రమలపై చర్చ సాగింది. అన్నీ ఎగిరిపోయాయి. చైనా నుంచీ పరిశ్రమలు వస్తాయని చాలా కాలం చెబుతూనే కాలం గడిపారు. అలా ఐదేళ్లు తెలుగుదేశం ప్రభుత్వం మాటలతోనే గడిపింది. ఇక్కడ ఒక్క ఫ్యాక్టరీ రాలేదు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఇది తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ప్రాజెక్టు అనే సాకుతో దాన్ని పూర్తిగా వదిలేసింది. తాము దీనిపై ఏ హామీ ఎన్నికల్లో ఇవ్వలేదని వైసిపి నేతలు చెప్పి తప్పించుకున్నారు. దీంతో పదేళ్లు దొనకొండ పరిశ్రమల కేంద్రం ప్రచారానికే పరిమితమైంది. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చింది. వీటిపై ఎలాంటి వైఖరి తీసుకుంటుందో చూడాలి. గతంలో మాదిరిగానే ఈ ఐదేళ్లూ వదిలేస్తారా? ఏమైనా పరిశ్రమలు పెట్టించే యత్నం చేస్తారా? అన్నదీ చూడాలి. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ చేపట్టిన పాదయాత్రలు, లోకేష్ యాత్రల్లోనూ, సభల్లోనూ కనిగిరి, దొనకొండను ప్రధాన అంశాలుగా చెప్పారు. వీటిని పూర్తిచేస్తామని హామీలు ఇచ్చారు. ఇప్పుడు అందుకు తగ్గట్లుగా దృష్టి సారించాలి. కార్యాచరణ ప్రణాళిక ఉండాలి. ఎన్నికల మేనిఫెస్టోలోనూ స్థానిక అభ్యర్థులు వీటిని ప్రచారంలో పెట్టారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నిమ్జ్ కోసం ప్రయత్నాల్లో ఉన్నారు. ప్రస్తుతం రిలయన్స్ సంస్థతో జరిగిన ఒప్పందంలో బయోఇంధన పరిశ్రమకు అవకాశం వచ్చింది. దొనకొండ వద్ద మాత్రం ఏమీ లేవు. ఇప్పటికైనా ఈ రెండు చోట్ల పరిశ్రమలు పెట్టేందుకు భూములు ఉన్నందున ఇక నుంచీ ఎలా ముందుకు పోవాలనే అంశంపై దృష్టి సారించాలి.



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ముస్లిం యూత్ సొసైటీ సభ్యులు

వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని యర్రగొండ పాలెంలోని ముస్లిం యూత్ సొసైటీ కార్యాలయంలో మంగళవారం కేక్ కట్ చేసి వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ అంగవైకల్యం అనేది దేనికీ అడ్డురాదన్నారు. ఎంతో మంది అంగవైకల్యం గల వారు ఉన్నత స్థితిలో ఉన్నారని తెలిపారు. వికలాంగులకు గౌరవించడం మన కనీస ధర్మమన్నారు. ప్రభుత్వాలు కూడా వారికి తోడ్పాటునందించి అభివృద్ధికి పాటు పడాలని చెప్పారు. అప్పుడే వారి కాళ్ల మీద వారు నిలబడగలుగుతారన్నారు. అనంతరం వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా హిదయతుల్లా, షేక్ సత్తార్, షేక్ ఖాసిం, షేక్ చోటు, షేక్ బాషా, షేక్ నాజ్‌బాషా, హెస్సేన్, ఖాసిం సాహెబ్, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు పాలంకయ్య, చిన్నయ్య, కిశోర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **BHYRAPUNENI SANNY** (Old Name) S/O **SUBBA RAO,** Resident of D.No.23-31-1689, kalika temple, karavadi donka, thurpu kammapalem, Ongole Mandal, Prakasam District, Andhra Pradesh PIN Code: 523001, India. I have changed my name as **BYRAPUNENI SUNNY** (New Name), S/O **SUBBA RAO,**Hence forth I will be known as **BYRAPUNENI SUNNY** will be applicable for all purposes.

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోయినవి

మార్కాపురం పట్టణానికి చెందిన సాల్వ రమణయ్య, తండ్రి: వెంకటయ్య కు చెందిన పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో గల రేడియో క్వార్టర్స్ సమీపంలోని స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోయినవి. డాక్యుమెంట్ నెం: 5114/2010. జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ఇంటి నుండి బయలుదేరగా మార్గ మధ్యలోని కరెంటు ఆఫీసు సమీపంలో జారి పోయినవి. వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల అందజేయగలరని మనవి.

సాల్వ రమణయ్య, తండ్రి: వెంకటయ్య,
మార్కాపురం, సెల్: 9441849340.

అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 302/2021

వల్లెపు భద్రమ్మ వగైరాలు .... వాదులు

Vs

వల్లెపు నరసింహారావు వగైరాలు ....ప్రతివాదులు

దావా సమను

To

D2). వల్లెపు శ్రీమన్నారాయణ @ శివ S/o లేటు ఆదినారాయణ, రావినూతల (గ్రామం), కొరిశపాడు (మండలం),బాపట్ల (జిల్లా)

వాదులు రావినూతల గ్రామ సర్వేనెంబర్ 168/2 లోని AC 0.52.1/2 భూమిని బాగా పంపిణీ చేయమని పై నంబరు దావా దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేది 10-12-2024 కి వాయిదా వేసినారు. ఆరోజున నీవు పై కోర్టు ఎదుట స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని ఉదయం 10.30 ని.లకు హాజరై నీ అభ్యంతరములు తెలియజేయగలరు. లేనిచో దావా మీ పరోక్షమందు తీర్మానం కాగలదు.

// శ్రీయుత కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
తేది : 03-12-2024 ఇట్లు

వెలగపూడి సుబ్రహ్మణ్యం
వాదుల తరపు న్యాయవాది,అద్దంకి

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, అద్దంకి

O.S.No : 20/2023

Between :

బొంతా సౌభాగ్యమ్మ మరియు 6గురు .. వాదులు

మరియు

బొంతా రాహేల్ మరియు 5గురు ... ప్రతివాదులు

To

కూకట్లపల్లి దీనమ్మ (5వ ప్రతివాది)
W/o వెంకటేశ్వర్లు, D.No: 1-32,
ఇడుపులపాడు (గ్రామం), ఇంకొల్లు (మండలం),
పర్చూరు D.M.C బాపట్ల (జిల్లా)

పై నంబరు దావాలో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున మీకు ఈ పత్రిక ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ అగునట్లుగా పైకోర్టు వారు ఉత్తర్వులు దయచేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది 30-12-2024 న ఉదయం 10.30 ని.లకు మీరు గానీ, మీ తరపు వకీలు గానీ హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకొనేది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
తేది : 03-12-2024 ఇట్లు

నాదెండ్ల హరిబాబు
వాది తరుపు న్యాయవాది,అద్దంకి

దావా సమను

అండర్ ఆర్డర్ 5 రూల్ 1 & 5 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం. 103/2020

ముక్కు చిన్నపరెడ్డి ..... వాది

వర్సెస్

శిరిగిరి ఏడుకొండలు .... ప్రతివాది

టు.

శిరిగిరి ఏడుకొండలు తండ్రి రామయ్య.
ఆర్/ఓ డోర్ నెం: 5-76, కొత్తూరు గ్రామము,
హనుమతునిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

ఇందుములంగా ప్రతివాదికి తెలియజేయడ మేమనగా, వాది మీపై కనిగిరి జూనియర్ సివిల్ జడ్జీ వారి కోర్టులో ఓ.ఎస్.నెం: 103/2020 నెంబర్ గల దావా మీపై దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేది 27-12-2024న ఉదయం గంటలు 10:30 నిలకు పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలను తెలుపుకొన వలయును లేనిచో ఎక్స్ పార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది

వాయిదా తేది : 27-12-2024.

అన్నపురెడ్డి బాల్ రెడ్డి
కనిగిరి ప్రకాశం జిల్లా
సెల్: 9293335550

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జివారి కోర్టులో ఒంగోలు

IA No : 1035/2024

IN

AS No. /2024

సింగమనేని నాగేశ్వరరావు .... అప్పీలెంట్

వర్సెస్

ఇస్కాల సునీత అండ్ అదర్స్ ... రెస్పాండెంట్స్

To

R1) ఇస్కాల సునీత W/o లెట్ వేణుగోపాల్

R2) ఇస్కాల సాయి భార్గవ్ S/o లెట్ వేణుగోపాల్,

పైన ఇద్దరు నివాసం డోర్ నెంబర్ 22-031-973,ఈస్ట్ కమ్మపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల కేసులో మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపించిననూ ఉద్దేశ పూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయు చున్నారు కావున ఈ కేసు తేది 10-12-2024 కి వాయిదా వేసియున్నారు తేది 10-12-2024 న మీరు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయవలసినది లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

పైనీడి సుబ్బారావు
కర్నాటి వెంకటేశ్వరమ్మ
న్యాయవాదులు, ఒంగోలు

NOTICE

IN THE COURT OF PRL.CIVIL JUDGE (SENIOR DIVISION) :: BAPATLA

I.A.No : 869 /2023

in

I.A.No : 82/2020

in

O.S.No. 83/2017

Between:

Alamuri Siva Ramakirishna Murthy ….. Petitioner/Plaintiff

And

1)Challapalli Madhumathi,2) Challapalli Madhubabu…. Respondents/Defendents

To

R2): Challapalli Madhubabu,S/o. late Rama Swamy, R/o. Door No. 8-52,Chandolu Village, Pittalavanipalem Mandal,Guntur Dt.,Presently Bapatla Dist.

పై నెంబరు ఐ.ఎ.లో 2వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని శ్రీ కోర్టువారు ది.30-12-2024కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది:30-12-2024

సానికొమ్ము సుబ్బారెడ్డి
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్
గుంటూరు

పదవ తరగతి మార్క్ లిస్ట్ పోయినవి

పందిళ్ళ సరస్వతి భర్త పందిళ్ళ శ్రీరాములు అనే నేను కొమరోలు నుండి ముత్రాసు పల్లి గ్రామంనకు నా పదవ తరగతి ఒరిజినల్ మార్కు లిస్టు జిరాక్స్ తీసుకుని ఆటోలో వస్తుండగా మార్గమధ్యంలో పోయినవి నా పదవ తరగతి మార్క్ లిస్ట్ రోల్ నెంబర్ 0521487 ఎవరికైనా దొరికినచో ఈ నెంబర్కు సంప్రదించగలరు సెల్ నెంబర్ 7893797652

ఇట్లు

పందిళ్ళ సరస్వతి
ముత్రాసు పల్లి గ్రామం,
కొమరోలు మండలం
ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No .33/2014

రాయసం ఆదిశేషు విఠల్‌బాబు (died) & others ....వాదులు

Vs

తోటకూర నాగేశ్వరరావు (died) & others ..... ప్రతివాదులు

ప్రకటన.

To

D6) తోటకూర శ్రీనివాసరావు
S/o లేటు సుబ్బ శివనారాయణ
@ వెంకట శివనారాయణ,
కొణిదెన,బల్లికురవ మండలము, బాపట్ల జిల్లా.

పైదావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు/ సమన్లు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై దావాలో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీహాజరు నిమిత్తం ఈ దావా ను తేది. 17-12-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని వకీలు ద్వారాగాని హాజరయి పై దావాలో మీ ఆక్షేపణలను తెలియ జేయవలెను. లేని ఏడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియజేయడ మయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్‌బాబు
వాది తరుపు న్యాయవాదులు, అద్దంకి

పబ్లిక్ నోటీస్

మాక్లయింట్ ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం, డోర్ నెంబర్ 1-6, మట్టిపాడు వేములపాడు నివాసి అయిన బోడి రామకృష్ణ తండ్రి బోడి చిన్న కోటయ్య గారి సంజాయిషీ మేరకు తెలియజేయునది ఏమనగా

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి నా క్లయింట్ కు పరిటాల లక్ష్మీనారాయణ గారి కుమారుడు పరిటాల సారధి గారి నుండి రిజిస్టర్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా తేది 11/06/2023 న హక్కును పొంది ఉన్నాడు. కాగా సదరు పవర్ ఆఫ్ అటార్నీ డాక్యుమెంట్ నెంబర్ mv/3120/2023/ 22/05/2006, డాక్యుమెంట్ నెంబర్ 3344/ 2006 (19/12/2005) డాక్యుమెంట్ నెంబర్ 7931/2005, 3497/1994, 3498/1994, గల పత్రములోని ఆస్తులను అమ్మ చూపి విక్రయదారులు సదరు డాక్యుమెంట్ల తాలూకా జిరాక్స్ కాపీలు ఇవ్వమని కోరగా నా క్లయింట్ తేది 28/11/2004 న ఒంగోలు కొత్తపట్నం బస్టాండ్ నుండి నా క్లయింట్ తన ఇంటికి ఆటోలోవెళ్తుండగా మార్గమధ్యములో పోయినవి. కావున సదరు డాక్యుమెంట్లు ఎవరికైననూ దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియపరచ గలరని తెలియజేస్తున్నాం.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్.డి. యిలకా ఒంగోలు మున్సిపల్ ఏరియాలోని చేరిన కొప్పో లు గ్రామ సర్వేనెంబర్ 355/2సి లొని ప్లాట్ నెంబర్ 17 నందు గల 1767చదరపు అడుగులు లేక 24గదుల 39 చ ఆ.లేక 196.3/9 చ.గజములు 164.126 చ.మీటర్ల గల స్థలం .

ఇట్లు

షేక్ కరీముల్లా
కె.వి శేషాద్రి
అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ నెం.9848111786

ప్రజాశక్తి
బుధవారం 4 డిసెంబర్ 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల







నాగులుప్పలపాడులో నీటమునిగిన పొగాకు పంట

జోరు వాన

- భైరవకోనలో ఉధృతంగా జలపాతం
- నాగులుప్పలపాడులో నీటమునిగిన పంటలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

తుపాన్ ప్రభావంతో జిల్లాలో పలుచోట్ల మంగళవారం జోరుగా వాన కురిసింది. సిఎస్ పురం మండలంలోని ప్రముఖ పర్యాటక క్షేత్రం భైరవకోనలో జలపాతం ఉధతంగా ప్రవహిస్తోంది. సోమవారం అర్ధరాత్రి నుంచి మండలంలో భారీ వర్షం కురవడంతో జలపాతం ప్రవాహం పెరిగింది. నీటి ప్రవాహం ఆలయాల వద్ద ఉధృతంగా ఉంది. దీంతో పూజా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం లేకుండా పోయింది. భక్తులు, పర్యాటకులను మంగళవారం ఈ క్షేత్రంలోకి ▶ 2లో

పారిశ్రామిక ప్రగతికి

ప్రణాళికలేవీ.?



- కనిగిరి నిమ్జ్‌.. దొనకొండ సెజ్‌పై మళ్లీ అదేదారేనా?
- అప్పట్లో తెలుగుదేశం.. తర్వాత వైసిపి పూర్తిగా వదిలేసిన వైనం
- ఇప్పుడు ఇక్కడ పరిశ్రమల స్థాపనకు కనుచూపుల్లో కనిపించని చర్యలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్రం చీలిపోయాక ఐదేళ్లు తెలుగుదేశం పార్టీ.. తర్వాత ఐదేళ్లు వైసిపి అధికారంలో ఉన్నాయి. పాలన సాగించాయి. ఎవరి లక్ష్యాలు వారివి. ఎవరి వ్యూహాలు వారివే నడిచాయి. ఈ రెండు ప్రభుత్వాల హయాంలో జిల్లాలో పారిశ్రామిక ప్రగతి ఏం జరిగిందని చూస్తే ప్రశ్నార్ధకంగానే మిగిలింది. ప్రతిపాదనల్లో ఉన్నవన్నీ ఎక్కడికక్కడే పెండింగ్‌లోనే పెట్టారు. వాటిని ఒక్క అడుగు కూడా ముందుకు తీసుకుపోలేక పోయారు. పారిశ్రామిక ప్రగతికి ప్రణాళికల్లేవు. చర్యలు అంతకన్నా లేవు. విద్యుత్ ఛార్జీలు, సర్‌ఛార్జీలు, జీఎస్‌టీలు వంటి పన్నులతో ఉన్న పరిశ్రమలే సంక్షోభంలో పడ్డాయి. పన్నులు తగ్గించాలని గత ప్రభుత్వ హయాం నుంచే గ్రానైట్ వ్యాపారులు కోరుతున్నారు. ముడిసరుకు అందుబాటులో లేకపోవడంతో పాటు మార్కెటింగ్ సమస్యలు, ప్రోత్సాహకాలు లేక గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లు కూడా సంక్షోభంలో పడ్డాయి. గతంలో రెండు వేలకు పైగా ఫ్యాక్టరీలుండగా ఇపుడు సగానికిపైగా సక్రమంగా నడవటం లేదు. ఈ పరిస్థితుల్లో కొత్తగా పారిశ్రామిక వాడల ఏర్పాటు ఎండమావిగానే మారింది. కనిగిరి వద్ద కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం ఉండగా అప్పట్లో జాతీయ పెట్టుబడులు, పారిశ్రామిక ఉత్పత్తుల జోన్‌ను ప్రకటించారు. 30 వేల ఎకరాల్లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడం ద్వారా పరోక్షంగా గానీ, ప్రత్యక్షంగా గానీ లక్ష మందికి ఉపాధి కల్పించడానికి ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడ తయారైన ఉత్పత్తులు రామాయపట్నం పోర్టు ద్వారా ఎగుమతులు చేయడానికి కూడా ఆలోచన చేశారు. రాష్ట్రం చీలిపోయాక తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కనిగిరి నిమ్జ్‌పై కొంత దృష్టి పెట్టారు. భూసేకరణ వంటి చర్యలు చేపట్టారు. కాగితాలపైనే ఎక్కువ జరిగాయి. పీసీపల్లి మండలంలో కొంత సేకరించి బోర్డులు పెట్టారు. అంతేతప్ప ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు లేవు. కంపెనీలను తెప్పించే ప్రయత్నాలు పెద్దగా లేవు. తర్వాత వైసిపి అధికారంలోకి వచ్చింది. ఐదేళ్లు దీని ప్రస్తావనే లేదు. ఇక దొనకొండ ▶ 2లో

పచ్చిమిర్చి కొనుగోలులో దళారుల దందా

- రైతుకు అందని గిట్టుబాటు ధర -పట్టించుకోని మార్కెటింగ్‌శాఖ అధికారులు

ప్రజాశక్తి-సంతమాగులూరు

పచ్చిమిర్చి కొనుగోలులో దళారుల దందా కొనసాగుతోంది. మిర్చి సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన రైతులు వచ్చిన కాడికి దళారులకు అమ్ముకొని నష్టపోతున్నారు. కూలీ ఖర్చులు కూడా రావడం లేదని పలువురు మిర్చి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలోని వాణిజ్య కూడలిలో పచ్చిమిర్చిని రైతుల నుంచి కొనుగోలు చేస్తుంటారు. హైదరాబాద్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పచ్చిమిర్చి క్వింటా ధర రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ధర పలుకుతుండగా కొమ్మాలపాడు వాణిజ్య కూడలిలో మాత్రం క్వింటా ధర రూ.12 వందల నుంచి రూ.15 వందలు మాత్రమే ధర పలుకుతోంది. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు ఈ వచ్చిన ధరతో కూలీలకు, కూలీ ఖర్చులు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా కొమ్మాలపాడు, పరిసర గ్రామాలైన మక్కెనవారిపాలెం, ఏల్చూరు, మామిళ్ళపల్లి, కుందుర్రు, రామాంజనేయపురం, గుడిపాడు తదితర గ్రామాలలో 4 వేల ఎకరాలలో 200 మందికి పైగా రైతులు ఈ మిర్చి సాగుపై ఆధారపడి జీవిస్తున్నారు.

రూ.5 వేల నుంచి రూ.1200 వరకు పడిపోయిన ధర

ఒక్కో ఎకరానికి లక్షల్లో పెట్టుబడులు పెట్టి మిరప సాగు చేశారు. గత సెప్టెంబర్ నెలలో క్వింటా ధర రూ.4,500 నుంచి రూ.5 వేల వరకు ఉండగా, అక్టోబర్ నెలలో రూ.3 వేలకు పడిపోయింది. నవంబర్, డిసెంబర్ నెలలో రూ.1200 వందల నుంచి రూ.1500 వందల రూపాయల వరకు ధర పలుకుతుండడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. స్థానికంగా ఉండే ఎరువులు పురుగు మందులు దుకాణదారుల్ని చిలకలూరిపేటకు చెందిన పచ్చిమిరప కొనుగోలుదారులు ముందుగా వారితో లాలూచీపడి అడ్వాన్స్ రూపంలో కొంత పెట్టుబడి పెట్టడంతో రైతుల నుంచి కొనుగోలు చేసే మిరప ధరలని దళారులే రేటు నిర్ణయిస్తున్నారు. ఎరువుల దుకాణదారుల వద్ద మిర్చి ధర కొనుగోలు రేటు పెంచాలని కోరినప్పటికీ దళారులు అశ్లీల పదజాలంతో బెదిరిస్తున్నారని రైతుల ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాల్సిన మార్కెటింగ్ శాఖ చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది.

మార్కెటింగ్ శాఖ విఫలం..

కొమ్మాలపాడు వాణిజ్య కూడలి నుంచి ప్రతిరోజు 2 వందల టన్నులకు పైగా పచ్చిమిర్చి తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలకు ఎగుమతి అవుతుంటుంది. ఇంతటి వ్యాపారం జరుగుతున్నప్పటికీ లైసెన్స్ పొందిన పచ్చిమిర్చి వ్యాపారులను ఇక్కడ ఏర్పాటు చేయకపోవడంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ విఫలమైంది. పర్యవేక్షణ పూర్తిగా కనుమరుగైంది. దీంతో దళారుల ఇష్టారాజ్యంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా పర్యవేక్షణ అధికారులను నియమించి రోజువారీ పచ్చి మిరప మార్కెట్ ధరతో రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.


కొమ్మాలపాడులో కొనుగోలు చేసిన మిర్చిని లోడు చేస్తున్న దృశ్యం


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

'యువ ఉత్సవ్' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రేపల్లె

యువత తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి యువజనోత్సవాలు చక్కటి వేదిక అని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. క్రీడా మరియు యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, నెహ్రూ యువ కేంద్రం గుంటూరు, శ్రీ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కాలేజ్ , మత్తి శివ శంకరరావు ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన శ్రీ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కళాశాలలో జరగనున్న బాపట్ల జిల్లా స్థాయి యువ ఉత్సవ్-2024 సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత జాతీయ స్థాయి వరకు తమ ప్రతిభ ప్రదర్శించడానికి యువజనోత్సవాలు ఉపయోగపడతాయని తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ యువతకు భారత్ 2047 అనే థీమ్‌తో పెయింటింగ్, రైటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాస, సైన్స్ మేళా మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గెలిచిన వారికి క్యాష్ ప్రైజ్, ప్రశంస పత్రాలతో పాటు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్తి శివ శంకరరావు, ట్రస్ట్ చైర్మన్, రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

'లెట్స్ హెల్ప్' ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - చీరాల

లెట్స్ హెల్ప్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చీరాల పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో పేదలకు అన్నదానం చేశారు. సంస్థ అధినేత, ఎన్ఆర్ఐ రామిశెట్టి దిలీప్-అనూష దంపతుల కుమారుడు నిఖిల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా 500 మందికి అన్నదానం నిర్వహించినట్లు సంస్థ ప్రతినిధి కనపర్తి కిరణ్ కుమార్ తెలిపారు. గత ఐదేళ్లుగా లెట్స్ హెల్ప్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చీరాలలో దివ్యాంగులకు, విద్యార్థులకు, మహిళలకు, వృద్ధాశ్రమాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివపూర్ణ, సాంబయ్య, దయాకర్, నిస్సి, డేవిడ్, రాజు, రాజేష్, ప్రకాష్, లూకా, గ్రేస్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-బల్లికురవ

మండలంలోని పెద్దమ్మడిపూడి ఉన్నత పాఠశాలలో మంగళవారం రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో ఉచితంగా పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. రాబోయే పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆకాంక్షించారు. ఈ మెటీరియల్ ఉచితంగా పంపిణీకి సహకరించిన దాత శ్రీకృష్ణకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ మాదాల సాంబశివరావు, ఇంటూరి ఆంజనేయులు, క్లబ్ సభ్యులు షేక్ ఖాజా హుస్సేన్, జి.రవికుమార్, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శివలింగారావు, భూషణ్ పాల్తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-రేపల్లె

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ కోరారు. ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రేపల్లె మున్సిపల్ ఆఫీస్ వద్ద విరామ సమయంలో ధర్నా నిర్వహించి కమిషనర్ కె.సాంబశివ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ విభాగాలైన వాటర్ సప్లై స్ట్రీట్ లైటింగ్ టౌన్ ప్లానింగ్, ఫిట్టర్, మెకానిక్, డ్రైవర్, టర్న్ కాక్, ఫంచరింగ్ వెల్డర్, పెయింటర్, గార్డినర్, కంప్యూటర్ ఆపరేటర్, వెటర్నరీ, సెక్యూరిటీ గార్డ్స్, వాచ్‌మెన్స్ తదితర విభాగాలకు చెందిన సుమారు 13 వేల మంది కార్మికులు 25 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రమాదకరమైన పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ చెల్లించాలని, పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు, కిట్లు, సకాలంలో అందించాలని కోరారు. చట్టబద్ధమైన వారాంతపు, క్యాజువల్, జాతీయ సెలవులు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు డి.ప్రభాకర రావు, కార్యదర్శి ఎన్.రవిబాబు, శివ, రవి, రాఘవేంద్ర రావు, రమేష్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

సంక్షేమ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు చేయూతను అందించేందుకు పలు రకాల సంక్షేమ పథకాలను అందిస్తోందని మెప్మా సిఎంఎం కొండయ్య అన్నారు. మంగళవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా స్థానిక పురపాలక సంఘం మెప్మా కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలి కోరారు. అనంతరం పలు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో ప్రతిభావంతులను గౌరవిస్తూ వారిని సన్మానించారు.


గృహాలను పరిశీలిస్తున్న కమిషనర్ రవీంద్ర

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కమిషనర్ రవీంద్ర అధికారులను ఆదేశించారు. కమిషనర్ అధ్యక్షతన హౌసింగ్ ఏఈ, వార్డు ఎమినిటి సెక్రటరీలు, మెప్మా సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. లక్ష్యాలు పూర్తిచేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వార్డు ఎమినిటీ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది లబ్ధిదారులను వ్యక్తిగతంగా కలిసి ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయుటకు, ప్రభుత్వము నుంచి లబ్ధిదారులకు రావలిసిన అన్ని రాయితీలను తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

నగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో బి.శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుంచి 30వ వరకు రాష్ట్రవ్యాప్తంగా గృహప్రవేశాలు జరుగుతున్న నేపథ్యంలో మండలంలోని నూతన గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సైదా నాయక్, హౌసింగ్ ఏఈ రాజకుమార్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

ఆశా కార్యకర్తను వేధిస్తున్న

ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని కొండమంజులూరు ఆశా కార్యకర్తను వేదిస్తున్న ఏఎన్ఎంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలోఆశా వర్కర్ల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శివ చెన్నయ్య, డాక్టర్ బాల రాజేశ్వరిలకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. గత 18 సంవత్సరాలుగా ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న కొలకలూరి బేబీని ఏఎన్ఎం జయమ్మ గత కొన్ని నెలలుగా ఇబ్బంది పెడుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇంటి పని చేయమని, చేయకపోతే కొడుతూ, దుర్భాషలాడుతూ ఇబ్బంది పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఆశ కార్యకర్త బేబీకి ఎలాంటి విషయాలు చెప్పకుండా ఆమె చేసిన పనిని కూడా మిగతా ఆశాలు చేసినట్లు రికార్డు తయారు చేస్తుందని, అవహేళనగా మాట్లాడుతూ అందరి ముందు అవమాన పరుస్తుందని వినతిపత్రంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్త బేబీ మాట్లాడుతూ తనకు హెల్త్ సెంటర్‌కు వెళ్లాలంటేనే భయం వేస్తుందని, ప్రతిరోజు ఏదో విధంగా గొడవ పడుతూ కొడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తక్షణమే తనకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్యులు బాల చెన్నయ్య మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో విచారణ జరిపి డిఎంఅండ్‌హెచ్‌ఓకు, ఎంపీడీవోకు తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు తలపనేని రామారావు, ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సువార్త, శాంతి, నాగమణి, లక్ష్మీరాజ్యం, గాంధీ, అంజమ్మ, సంధ్య, అనురాధ, సంపూర్ణమ్మ, వెంకాయమ్మ, సుజాత, సీత, కనికరం, కవిత పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి- సంతమాగులూరు

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆటపాటల ద్వారా వారిలో దాగి ఉన్నశక్తి సామర్థ్యాలను వెలికి తీయాలని ఎంఈవో వేమవరపు కోటేశ్వరరావు కోరారు. మంగళవారం సంతమాగులూరు ఎంపీపీఎస్ కాలనీ పాఠశాలలో ఉన్న భవిత సెంటర్‌లో ఫిజియోథెరపిస్టు ఇందిరా ప్రియదర్శిని అధ్యక్షతన జరిగిన ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇందిరా ప్రియదర్శిని స్నేహితురాలు బాపనపల్లి నాగజ్యోతి అందజేసిన దుప్పట్లు, నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ -2 దినేష్ కుమార్, ఐఈఆర్టీలు పిలిఫ్ రెడ్డి, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాపయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-బాపట్ల

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళలకు మంగళవారం ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు ఆర్థిక సాయం అందజేశారు. పట్టణంలో 31వ వార్డుకు చెందిన నరాలశెట్టి పాలెంకు చెందిన కొలగాని అనూష క్యాన్సర్ వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతోంది. చికిత్స కోసం తమవంతు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. దాతలు స్పందించి తమ వంతు సహాయం అందించాలని శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సువర్ణ రాజు, సభ్యులు రాజా రమేష్, తన్నీరు గోపి, బండి శ్రీనివాసరావు, కందుల శ్రీకాంత్, విన్న కోట శ్రీనివాసరావు, ఏల్చూరి శివ పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు సహకరించండి

ఏపీఐఐసీ చైర్మన్‌తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ



ఏపీఐఐసీ చైర్మన్ రామరాజుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి-పర్చూరు

పరిశ్రమలు స్థాపించడం ద్వారా యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఏపీఐఐసీ చైర్మన్ రామరాజును కోరారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ మంతెన రామ రాజుతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. మంగళవారం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి పర్చూరు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. పర్చూరు నియోజకవర్గంలో పరిశ్రమలు, వాణిజ్య అభివృద్ధికి సహకరించాలని చైర్మన్‌ను కోరారు. పర్చూరు నియోజకవర్గ వ్యవసాయ ఆధారిత నియోజకవర్గం అని, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమల అభివృద్ధికి పర్చూరు నియోజకవర్గంలో అనేక అవకాశాలు ఉన్నాయని, దానిని సద్వినియోగం చేసుకునేందుకు అన్ని అర్హతలు కలిగిన యువత సిద్ధంగా ఉన్నారన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి మరిన్ని ప్రోత్సాహకాలు అందించి యువతకు బంగారు బాటలు వెయ్యాలన్నారు. యువత స్వశక్తితో ఎదిగేందుకు అత్యధిక ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ రంగాలలో ఆసక్తి కనబరిచే యువతను వారి ఆలోచనలకు అనుగుణంగా మార్గం నిర్దేశం చేయాలన్నారు. పర్చూరు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చైర్మన్ రామరాజు తెలిపారు.

యాప్‌లో జనన, మరణాలు నమోదు చేయాలి

డిఆర్ఒ చిన ఓబులేసు ఆదేశం



మాట్లాడుతున్న డిఆర్ఒ చిన ఓబులేసు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వేలో గుర్తించిన ప్రతి జనన, మరణాలను, శిశు మరణాలను క్రమం తప్పకుండా మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని జిల్లా రెవెన్యు అధికారి బి.చిన ఓబులేసు, పార్ట్ టైమ్ ఎన్యుమరేటర్లు అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వేపై ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని డిఆర్ఒ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ జనాభా లెక్కల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జనన మరణాలను నమోదు చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జనాభా గణన విభాగానికి సంబంధించిన స్టాటిస్టికల్ అధికారులు బిజు జార్జ్, మల్లికార్జునరావు, ఉపేంద్ర పాల్గొన్నారు.

వికలాంగులు మనోనిబ్బరంతో ముందుకు సాగాలి

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



విద్యార్థులకు బహుమతులు అందజేసిన నిర్వాహకులు

ప్రజాశక్తి-మార్టూరు

వికలంగులు మనో నిబ్బరంతో ముందుకు సాగి విజయం సాధించాలని మండల విద్యాశాఖ అధికారి వస్త్రామ్ నాయక్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మార్టూరు రామ్ జనార్ధన్ కాలనీలోని భవిత సెంటర్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు ప్రభుత్వం నేడు అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఐఈఆర్‌సిలు నాగ కుమారి, ఆయేషా, పర్వీన్ పాల్గొన్నారు.

అద్దంకి: అద్దంకిలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సత్రంబడి ప్రధానోపాధ్యాయురాలు ఎం.వేదవతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎంఈవో భూదాటి సుధాకరరావు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనలక్ష్మి, కొండమ్మ, మస్తాన్‌వలి, అన్నపూర్ణ, సువర్చల, కవితాలక్ష్మి, ఆంజనేయులు, ఐఈడీఎస్ఎస్ రామమోహన రెడ్డి, ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా, సీఆర్పీ రామమకృష్ణ పాల్గొన్నారు.

రోటరీ, న్యాయ విజ్ఞాన సదస్సు ఆధ్వర్యంలో..

రోటరీ, మరియు న్యాయ విజ్ఞాన సదస్సు సంయుక్త ఆధ్వర్యంలో చైతన్య బధిరుల పాఠశాలలో 76 శాతం వినికిడి లోపం వున్న దివ్యాంగ విద్యార్థిని ఉప్పలపాటి పద్మకు రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య సౌజన్యంతో రూ.7 వేలు విలువైన హియరింగ్ ఎయిడ్ పరికరం అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, న్యాయవాదులు ఎం.ప్రకాష్, టి.మార్త శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పూనూరి ఆరోగ్యం, ఉపాధ్యాయుడు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు: స్థానిక భవిత పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎంఈవో జి.వీరాంజనేయులు మాట్లాడుతూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల పిల్లలందరూ సమగ్ర శిక్ష అందిస్తున్న వివిధ రకాల అలవెన్సులు, ఉపకరణాలు, ఫిజియోథెరపీ లాంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్‌బీఐ మేనేజర్ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు పదో తరగతి తర్వాత లోన్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేటర్ బి.భాస్కర మూర్తి, భవిత సెంటర్ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ పి.యోహన్, అరుణ, ఉపాధ్యాయులు స్వర్ణ దుర్గ వెంకట వరప్రసాద్, బ్యాంక్ అసిస్టెంట్ జోసఫ్, లలిత కుమారి పాల్గొన్నారు. ఆటల పోటీల్లో విజేతలకు ఉపాధ్యాయులు చెన్నుపాటి వసుంధర దేవి బహుమతులు అందజేశారు.

ఇంకొల్లు: ఇంకొల్లు భవితా కేంద్రంలో మంగళవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జల్లి రవిబాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు అనిత, ఇంకొల్లు స్టేషన్ రైటర్ నాగరాజు పాల్గొన్నారు. ఆదిపూడి గ్రామానికి చెందిన శ్రీ భవనం బ్రహ్మారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు భవనం రామిరెడ్డి భోజనాలు ఏర్పాటు చేశారు.

కొల్లూరు: కొల్లూరు భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు మంగళవారం నిర్వహించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు కాట్రగడ్డ అరవింద్ కుమార్, పర్యవేక్షణలో ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ప్రధానోపాధ్యాయులు శ్రీమతి విప్పర్ల ఉమాదేవి అధ్యక్షత వహించగా ఎంఈవో వేమూరి సౌభాగ్య జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండలంలో దివ్యాంగులకు పలు సదు పాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుమాటి ధనరాజు, ఆంతోనమ్మ, గొరిగిపూడి కల్పనా, రమేష్, శ్రీనివాసరావు, సుజల పాల్గొన్నారు.

యద్దనపూడి: మండల కేంద్రమైన యద్దనపూడి ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం యం. దేవేంద్రరావు మాట్లాడుతూ మండలంలోని దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులందరూ భవిత కేంద్రాన్ని ఉపయోగించుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల్లో రకరకాల నైపుణ్యాలు ఉంటాయని, విభిన్న ప్రతిభావంతులు తమకు నైపుణ్యం ఉన్న రంగాల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలన్నారు. వివిధ ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. శివపార్వతి, తేళ్ల సుబ్బారావు, సహిత విద్య ఉపాధ్యాయులు రజని, రిసోర్స్ పర్సన్‌లు చిన్న కోటేశ్వరరావు, సురేఖ, సీనియర్ అసిస్టెంట్ నాయుడు పాల్గొన్నారు.

జాతీయ క్విజ్ పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-బాపట్ల



వేదశ్రీ

వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన జాతీయస్థాయి క్విజ్ పోటీలలో బాపట్ల జిల్లాకు చెందిన విద్యార్థిని తృతీయ స్థానం సాధించినట్లు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ మంగళవారం తెలిపారు. పంగులూరు మండలం కొండ మంజులూరు హైస్కూల్ విద్యార్థిని బి.వేదశ్రీ జాతీయ స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి వేదశ్రీని డీఈవో పురుషోత్తం, పర్చూరు ఉప విద్యాశాఖ అధికారి అబ్బరాజు శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి సాదిక్ మహమ్మద్ సాధిక్, హెచ్‌ఎం ఐ.అనిత, ఉపాధ్యాయులు అభినందించారు.




విద్యార్థులకు కిట్లు అందజేస్తున్న చెన్నుపాటి మంజుల

విద్యార్థులకు కిట్లు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని పెసర్లంక దేవభక్తుని కోటయ్య ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో వరద ప్రభావిత లంక గ్రామాల విద్యార్థులకు దుప్పట్లు, పెన్నులు తదితర వస్తువులను కిట్ల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల మాట్లాడుతూ కృష్ణానది వరదల కారణంగా లంక గ్రామాల్లో విద్యార్థులకు, వారి కుటుంబాలకు తీవ్ర నష్టం వాటిలిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించామన్నారు. పాఠశాల పరిధిలో సుమారు 240 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేసినట్లు పాఠశాల హెచ్‌ఎం మహబూబ్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చాంద్ బాషా, ఉపాధ్యాయ వాణి సంపాదకులు షేక్ జిలాని, ఏపీటీఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి బి.రఘుబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.డి సోషలిజం, రాష్ట్ర కౌన్సిలర్లు శ్రీనివాసరావు, పద్మావతి, జిల్లా కార్యదర్శి దోవ రవి, కె.వెంకటరత్నం, ఎం.హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

టీడీపీ కార్యకర్తల సమావేశం

ప్రజాశక్తి-వేమూరు

అమర్తలూరు మండలం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని పనిచేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ గుర్తింపు లభిస్తుందన్నారు. ఆ బాధ్యత నేను తీసుకుంటానన్నాని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో జరగబోయే నీటి సంఘాల ఎన్నికలు, సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యే విధంగా చూసుకోవాన్నారు.

9 నుంచి రెవెన్యూ సదస్సులు: కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఈనెల 9నుంచి జనవరి 5వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రెవిన్యూ అంశాలపై తహసిల్దార్లతో స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం మంగళవారం నిర్వహించారు. జిల్లాలో రెవెన్యూ సదస్సులు జయప్రదంగా నిర్వహించాలని ఆదేశించారు. రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు. సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోగలమని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అధికారులు నిర్లిప్తంగా ఉండరాదన్నారు. రెవిన్యూ దస్త్రాలలో వివరాలు లేవని ప్రజలను వెనుకకు పంపడం ఏమిటని, వాటిపై వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించాలని అన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములను తహసిల్దార్లు పున్ణపరిశీలన చేయాలని ఆదేశించారు. వారంలోగా దస్త్రాలన్నీ పరిశీలించి నివేదిక పంపాలన్నారు. వాటి పర్యవ స్థానాలను ముందస్తుగా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు.


తహసిల్దార్లతో వీక్షణ సమావేశంలో కలెక్టర్ జె వెంకట మురళి

పీజీఆర్ఎస్‌లో అర్జీల పరిశీలన పక్కాగా ఉండాలని అన్నారు. నాణ్యతతో పరిష్కరించకపోవడంతోనే అర్జీలు పునరావతం అవుతున్నాయన్నారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇప్పటివరకు 3,868 అర్జీలు నమోదయ్యాయని అన్నారు. 5లోగా వాటిని పరిష్కరించాలని అన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా కొరకు 5,843 అర్జీలు వచ్చాయని, వాటిని తక్షణమే పరిష్కరించాలని అన్నారు. నీటి సంఘాల ఎన్నికలకు ఈనెల 5న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని చెప్పారు. భూముల రీ సర్వేలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయాలని సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. 3,900 ఎకరాల భూముల వివరాలు ప్రాధాన్యత క్రమంలో అప్లోడ్ చేయాలన్నారు. రైతుల నుంచి నీటి తీరువా పన్నులు వసూలు చేయాలన్నారు. జిల్లాలో ఖాతాదారులు, డిమాండ్ వివరాలను వీఆర్వో లాగిన్‌లలో నిక్షిప్తం చేయాలన్నారు. ఎన్ని గ్రామాలలో నీటి సంఘాలు ఉన్నాయో సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచనలు చేశారు. జాతీయ రహదారుల సంస్థకు అవసరమైన భూముల సేకరణ తక్షణమే చేపట్టాలని అన్నారు. భూముల సేకరణలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ జి గంగాధర్ గౌడ్, ఆర్డీఒలు పాల్గొన్నారు.

'గృహ ప్రవేశాల' లక్ష్యాలు పూర్తిచేయాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రాష్ట్రంలో లక్ష గృహాల గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన లక్ష్యాలు పూర్తిచేయాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గృహప్రవేశాలపై మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో మంగళవారం వీక్షణ సమావేశం ద్వారా సమీక్షించారు. గహ నిర్మాణ సంస్థ ద్వారా రాష్ట్రంలో ఒక లక్ష గృహాల గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చేపడుతున్నారని అన్నారు. ఈనెల 20 నుంచి 30లోగా కార్యక్రమం జరుగుతుందన్నారు. తేదీలను సిఎం ప్రకటిస్తారని తెలిపారు. గృహప్రవేశాలు చేసేందుకు సిద్ధంగా ఉన్న గృహాల లబ్ధిదారుల్లో ప్రతి నియోజకవర్గానికి ఐదుగురిని ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల నుండి 30 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇంటి తాళాలు నేరుగా అందజేస్తారని అన్నారు. అదే రోజు జిల్లాలో మిగిలిన లబ్ధిదారులకు గృహ నిర్మాణ సముదాయాల వద్ద ఒక పండగ వాతావరణంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తాళాలు అందజేస్తారని చెప్పారు. మండలాల్లో గృహప్రవేశాలకు సిద్దంగా ఉండాలని చెప్పారు. లక్ష్యాలను చేరుకోలేని వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహాలు లేని వారికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.ఓ క్రింద గృహాలు మంజూరు చేయడానికి రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. ఈ విధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి పేర్లు 2029 వరకు పరిగణనలో ఉంటాయని అన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకునే వారికి వార్షిక ఆదాయం రూ.3లక్షలలోపు ఉండాలన్నారు. గృహ నిర్మాణ సంస్థ పిడి వై వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఎ పిడి పి పద్మ, ఎస్ఇఆర్‌డబ్ల్యుఎస్ ఎం అనంతరాజు పాల్గొన్నారు.


గహప్రవేశాలపై అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించిన కలెక్టర్ వెంకట మురళి

సిఎం పర్యటనలో అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయడానికి అధికారులు శక్తివంచన లేకుండా కషి చేయాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఈ నెల 7న ముఖ్యమంత్రి బాపట్ల పర్యటనపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులకు కేటాయించిన బాధ్యతలు సమర్ధంగా నిర్వర్తించాలని చెప్పారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా ఆహ్వానించే ప్రక్రియను 5న ప్రారంభించాలన్నారు. సీఎం వచ్చే హెలిప్యాడ్ ప్రాంగణానికి ప్రటిష్టమైన భద్రత కల్పించాలన్నారు. పాఠశాల 4గేట్లు ఉన్నందున ఇతరులు లోపలికి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల ప్రాంగణంలోకి రాగానే ఎక్కడికి వెళ్లాలి, సీఎం వచ్చే మార్గాలకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. 919మంది విద్యార్థులు ఉండగా వారితోపాటు తల్లిదండ్రులు మాత్రమే కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అరటి తోరణాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల సమగ్ర ప్రగతి పత్రాలపై తల్లిదండ్రులతో చర్చించే అంశానికి ఎలాంటి విఘాతం ఏర్పడ కుండా చూడాలన్నారు. తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు నిర్వహించే సమావేశంలోనే ముఖ్యమంత్రి హాజరవుతారని వివరించారు. సీఎం పర్యటనపై అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం, వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లులకు రంగవల్లులు, తల్లిదండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు తయారు చేసే మధ్యాహ్న భోజనాన్ని తల్లిదండ్రులకు వడ్డించాలని అన్నారు. ముఖ్యమంత్రి సైతం ఇదే ఆహారంతో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం 23ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఎస్పీ తుషార్ డూడి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్ఒ జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ జె వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి, జెసి ప్రఖర్ జైన్

ప్రతి అర్జీనీ నిశిత పరిశీలనతో పరిష్కరించాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీని అధికారులు నిశిత పరిశీలనతో పరిష్కరించాలని కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పిజిఆర్ఎస్ అమలు తీరుపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీక్షణ సమావేశం ద్వారా కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేసిన అర్జీలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని తెలిపారు. ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలని మార్గనిర్దేశం చేశారు. గడువు దాటితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.


అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్ జెవి మురళి

అర్జీలు పునరావతం కాకుండా అధికారులు నాణ్యతతో సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. నీటి తీరువా పన్ను వసూలు లక్ష్యం మేరకు సేకరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బకాయిలపై అధికారులు దష్టి సారించాలన్నారు. విఆర్ఓలకు లక్ష్యాలు నిర్దేశించి వసూలు చేయాలన్నారు. అందుకోసం అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్ఒ జి గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీఒలు పి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయంలోకి వర్షపు నీరు

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

స్థానిక తహశీల్దారు కార్యాలయంలోకి వర్షం నీరు చేరి సిబ్బందికి, ప్రజలకు ఇబ్బందిని కలుగజేసింది. మంగళవారం మధ్యాహ్నం సమయంలో సిఎస్ పురంలో భారీ వర్షం కురిసింది. ఈ కారణంగా తహశీల్దారు కార్యాల యంపై పడిన వర్షం నీరు మెట్ల మార్గం గుండా తహశీ ల్దారు కార్యాలయం వరండాలోకి చేరాయి. తహశీల్దారు గది, సిబ్బంది గది ముందు నీరు నిల్వ చేరాయి. ఇబ్బందులు పడాల్సి వచ్చింది.


వర్షం నీటిని బయటకు తోస్తున్న తహశీల్దారు కార్యాలయ సిబ్బంది


సిబ్బందికి సూచనలిస్తున్న డిఎల్‌డిఓ శ్రీనివాసరావు

ఇంటింటి సర్వేను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

అన్ని గ్రామాల్లో హౌస్ హెూల్డ్ సర్వేను పూర్తి చేయాలని డిఎల్‌డిఓ శ్రీనివాసరావు సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం, గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులను పరిశీలించారు. సమయపాలన విధిగా పాటించాలని, ముఖ హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఎన్పీసీఎల్, స్వర్ణ పంచాయతీ సర్వేలను పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. హౌస్ హెూల్డ్ సర్వే వివరాలను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు.


హుండీల ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

హుండీ ఆదాయం రూ.11.87 లక్షలు

ప్రజాశక్తి - సిఎస్ పురంరూరల్

మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి హుండీ ద్వారా రూ.11,87,972 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ గిరిరాజు నరసింహ బాబు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ జివి సత్యనారాయణ పర్యవేక్షణలో మంగళవారం హుండీల ఆదాయాన్ని లెక్కించారు. ప్రధాన హుండీ ద్వారా రూ.10,06,781, అన్నదానం హుండీ ద్వారా రూ.1,81,191 ఆదాయం వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, కొమ్మినేని వెంకట్రావు పాల్గొన్నారు.


సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు

సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-సిఎస్ పురం

టిడిపి సభ్యత్వ నమోదు వెంటనే పూర్తి చేసే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం సభ్యత్వ నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి కార్యకర్తలు సభ్యత్వం చేయించాలన్నారు. సభ్యత్వం తీసుకోవడం వల్ల వచ్చే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరంగా చేయాలని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభ్యత్వ నమోదు చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, అట్లూరి రామకష్ణంరాజు, మైనార్టీసెల్ మండల అధ్యక్షులు మహబూబ్‌బాషా, ఆర్ వెంకటేశ్వర్లు, పి భూషణం పాల్గొన్నారు.

భూకబ్జాలపై ఉక్కుపాదం మోపాలి

అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

భూకబ్జాలు, ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. రెవెన్యూ, హైకోర్టు కేసులు, "మీకోసం" అర్జీల పరిష్కారంపై మంగళవారం ఆమె కలెక్టరేట్ నుంచి సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణతో కలిసి సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించి గ్రీవెన్స్, పత్రికా కథనాలతోపాటు సుమోటోగా ఆయా అంశాలను చేపట్టి వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు, అసైన్డ్ భూముల కబ్జా, ఆక్రమణలకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఆ భూముల స్వభావాన్ని బట్టి బాధ్యులకు చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి వాటిని కాపాడాలన్నారు. కేవలం నోటీసులు ఇచ్చి సరిపెట్టుకోరాదని, ఆ సమస్యలకు సహేతుకమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సర్వేయర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్సుకు గైర్హాజరైన వెలిగండ్ల, పుల్లలచెరువు మండల సర్వేయర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిఆర్ఒ బి.చిన ఓబులేసుకు కలెక్టర్ ఆదేశించారు. అసైన్డ్ భూములు కబ్జాకు గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వాస్తవంగా ఈ భూములు పొందిన వారే అనుభవంలో ఉన్నారో లేదో పరిశీలించాలని ఆమె తెలిపారు. కోర్టు కేసులకు సంబంధించిన వకాలత్, పున:సమీక్ష వంటి పిటిషన్లను సకాలంలో దాఖలు చేయాలన్నారు. సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ రేషన్ డీలర్ల ఖాళీలను త్వరగా భర్తీ చేస్తామని తెలిపారు. రేషన్ కార్డులు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో అదనపు దుకాణాలు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదలు తక్షణమే పంపాలని అధికారులను ఆయన ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, వరకుమార్ సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ భాషా, ఒంగోలు, ఎస్.ఎన్.పాడు, కొండపి నియోజకవర్గాలలోని తహశీల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్నకలెక్టర్ తమీమ్ అన్సారియా



మాట్లాడుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పొన్నపల్లి గీతం జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మార్టూరి శ్రీరాం పసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కార్యాలయంలో తనిఖీ

నగరం: మండల కేంద్రమైన నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయాన్ని ఈరోజు ఉదయం బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిడెంట్ బి.వెంకటేశ్వర్లు తనఖీ చేశారు. స్టేషన్ పరిధిలోని కేసు ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత నెల మద్యం అమ్మకాలు, మద్యం నిల్వలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మార్టురి శ్రీరామ్ ప్రసాద్ పాల్గొన్నారు

పంగులూరులో కోతుల బీభత్సం

ప్రజాశక్తి - పంగులూరు

మండల కేంద్రమైన పంగులూరులో సోమవారం కోతులు బీభత్సం సృష్టించాయి. బజార్లలో విచ్చలవిడిగా తిరుగుతూ పది మందిని కరిచాయి. వారిలో పంగులూరు గ్రామ సర్పంచ్ గుడిపూడి నాగేంద్రమ్మ, మహిళా సంఘం జిల్లా నాయకురాలు రాయిని కృష్ణకుమారి కూడా ఉన్నారు. ఉదయం గ్రామంలోకి ప్రవేశించిన కోతులు గుంపులగా ఇళ్లల్లోకి చేరాయి. వాటిని బయటకు పంపేందుకు ప్రయత్నించిన వారిపై దాడి చేసి కరిచాయని పలువురు తెలిపారు.దీంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు వీటిని బయటకు పంపేందుకు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రేషన్ షాపులపై దాడులు

డీలర్లపై 6ఎ కేసులు నమోదు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరులోని 29, 30 నెంబర్లు గల చౌకధరల దుకాణాలపై మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. 29వ షాపులో 85 బస్తాలు, 30వ షాపులో 25 బస్తాలు రేషన్ బియ్యం తేడాలు ఉండటంతో వాటిని సీజ్ చేశారు. సదరు రేషన్ షాపు డీలర్లపై 6ఏ కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి ఫిరోజ్ భాషా, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గుణవంశీ ఉన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా సాగు చేయాలి

సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మృదుల

ప్రజాశక్తి - పంగులూరు

భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేయడం వలన ఎరువులు, పురుగుమందులపై పెట్టే అధిక ఖర్చులను తగ్గించుకోవచ్చని తద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని బాపట్ల ఉప్పునీటి పరిశోధన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మృదుల అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండమూరు, జనకవరం గ్రామాల్లో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మృదుల మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ విధానం, భూసార పరీక్షలు, చౌడు భూముల యాజమాన్య పద్ధతులు, నీటి పరీక్షలు, భూసార పరీక్షలు ఆధారంగా పంటల సాగు చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు శిక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి, ఏవో డి.సుబ్బారెడ్డి, కొండ మూరు సర్పంచి బండి శివకుమారి, నాయకులు నాలి అంజయ్య, జనకవరం రైతులు బాచిన హరిబాబు, గుర్రం వెంకట్రావు, వ్యవసాయ సహాయకులు దినేష్, నవనీత పాల్గొన్నారు.

వేటపాలెం: రైతులు తమ పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని ఏవో కాశీ విశ్వనాథ్ తెలిపారు. వేటపాలెం రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సి విజయ నిర్మల మాట్లాడుతూ అధికంగా రసాయన, పురుగు మందులు వాడకుండా పచ్చి రొట్ట పంటలు వేసుకోవాలన్నారు.

అద్దంకి: ఈ-పంట నమోదుతోనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని వెంకటాపురం, విప్పర్లవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రబీలో సాగు చేసిన అన్ని పంటలు ఈ-పంట నమోదు చేసుకోవాలన్నారు. రైతులు ఈ నెల 15లోపు పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, సర్పంచ్ పాకనాటి అంజిరెడ్డి, బోనిగల శాంతమ్మ, పంచాయతీ కార్యదర్శి జ్యోత్న తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

నిజాంపట్నం: మండలంలోని బొర్రావారిపాలెం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు సమగ్ర వ్యవసాయ యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్య రక్షణ చర్యల గురించి మండల వ్యవసాయ అధికారి కె.శారద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని అధిక దిగుబడులు సాధించాలన్నారు. సాగులో పెట్టుబడి తగ్గించడం, పంట దిగుబడి పెంచడం, మంచి ఆదాయం సాధించడమే లక్ష్యంగా పొలం పిలుస్తోం ది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విఏఏలు పాల్గొన్నారు.

చీరాల: రైతులు రబీ సీజన్లో పండించే పంటలను ఇ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలని అగ్రికల్చర్ ఏవో సుమతి అన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం బోయినవారిపాలెం, తోటవారిపాలెం గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు జరిగింది.

చోరీ కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-అద్దంకి

వ్యసనాలకు బానిసలై, దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. చీరాల డీఎస్పీ మొహమ్మద్ తెలిపిన వివరాలు ప్రకారం.. కోనసీమ జిల్లాకు చెందిన కాటూరి సాయి సూర్య తేజ, బెల్లంకొండ విజయకృష్ణ అనువారు గత నెల 25వ తేదీన పట్టణంలోని పోతురాజు గండి సమీపంలోని శ్రీరామ్ ఏజెన్సీలో షట్టర్ తాళాలు పగలగొట్టి రూ.15.35 లక్షలు చోరీ చేశారు. ఈ కేసును చేధించే క్రమంలో పోలీసులు మండల పరిధిలోని కొంగపాడు డొంక సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలో జరిగిన దొంగతనాలను అంగీకరించారు. వీరి వద్ద నుంచి రూ.12.25 లక్షల నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు పర్చూరులో జరిగిన దొంగతనం సొత్తుకూడా రికవరీ చేసినట్లు తెలిపారు. ముద్దాయి 2019 నుంచి వ్యసనాలకు బానిసై పెద్దపెద్ద దుకాణాలను టార్గెట్ చేసి రెక్కీ నిర్వహించి రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడే వాడని తెలిపారు. ముద్దాయిపై ఇప్పటికే 20 కేసులు నమోదయినట్లు తెలిపారు. మరో ఐదు కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జగదీష్ నాయక్, చీరాల సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, అద్దంకి సీఐపీ కృష్ణయ్య, ఎస్ఐ ఖాదర్బాషా, కమలాకర్, వినోద్, ఎస్‌బి హెడ్ కానిస్టేబుల్ ఇంటూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మొహమ్మద్

నేషనల్ హైవే పనులు పూర్తి చేయాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో నుంచి వెళ్తున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులను కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఎన్‌హెచ్-565, 216, 544(8), 157(బి) 765, 340(సి) లకు సంబంధించిన నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత ప్రాజెక్ట్ డైరెక్టర్లు, ఆయా మండలాల తహశీల్దార్లతోనూ ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్‌తో కలిసి ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఆయా రోడ్ల నిర్మాణం కోసం భూములు ఇచ్చిన వారు ఇప్పటికే నష్టపరిహారం పొందినప్పటికీ ఖాళీ చేయకుండా ఆటంకాలు ఏమైనా కల్పిస్తుంటే ఎన్‌హెచ్ఏఐ, రెవెన్యూ అధికారులు సంయుక్త తనిఖీలు చేపట్టి రోడ్డు నిర్మాణ పనులలో పురోగతి సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జెసి ఆర్.గోపాలకృష్ణ, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు పాల్గొన్నారు.

జేసీని కలిసిన సలగల

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్‌ను బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర బాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.



జేసీకి పుష్పగుచ్ఛం అందేస్తున్న సలగల

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-నిజాంపట్నం

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కె.కె.తిరుపతిరావు అన్నారు. మంగళవారం నిజాంపట్నంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, హెల్మెట్ యొక్క ప్రాధాన్యత, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్, మల్టీలెవెల్ మార్కెటింగ్ పేరుతో రోజురోజుకు సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయన్నారు. సైబర్ మోసగాళ్లు విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో నమ్మిస్తూ మోసం చేస్తున్నారన్నారు.



మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

హెచ్ఐవి నివారణపై అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

ఏబీఆర్ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ డే వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు మానవహారంగా నిలబడి ఎయిడ్స్ వ్యాధిని నివరించాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి. రవి చంద్ర కుమార్ మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి విద్యార్థులు ప్రజలని చైతన్య పరుస్తున్నారని తెలిపారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్. బుజ్జి బాబు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలో రంగోలి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా ఎమ్.సుప్రియ, మహాలక్ష్మి, ద్వితీయ స్థానంలో శ్రీవల్లి, మానస, తృతీయ స్థానంలో శైలజ నిలిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.కోటేశ్వరరావు, డాక్టర్ వి.వి.రవీంద్ర, డాక్టర్ ఎమ్.దాసు, కె.బాల గురవయ్య పాల్గన్నారు.

కొండపి నియోజకవర్గ

అభివృద్ధే ఎజెండాగా ముందుకు..



- నాడు తెలుగుదేశంలో అభివృద్ధి కార్యక్రమాలు...
- నేడు కూటమి ప్రభుత్వంలో మరింతగా..
- మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొండపి నియోజకవర్గ అభివద్ధే ఎజెండాగా పనిచేస్తామని, నియోజకవర్గ అభివద్ధి నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిందని, మళ్లీ నేడు కూటమి ప్రభుత్వంలోనూ అభివద్ధి జరుగుతుందని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ, సచివాలయ, వాలంటీర్ల, వయోవద్ధుల శాఖామాత్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం నాడు ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. తాను ఒక సాధారణమైన కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్‌గా తొలుత పనిచేశానన్నారు. ప్రజల నాడిని, ప్రజల కష్టాలను తెలుసుకోవడం అప్పటి నుంచే మొదలైందన్నారు. ఆ నేపథ్యంలోనే 2000 సంవత్సరం ఎన్నికల్లో పోటీ చేసి మొదటిసారి ఓటమిపాలయ్యానన్నారు. ఓడిపోయినప్పటికీ ఆ ఐదు సంవత్సరాలూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ గురించి అందరికీ వివరించానన్నారు. ప్రజాసమస్యలు తెలుసుకొని వాటిపై పోరాటం చేశానని తెలిపారు. మొదటిసారి కాంగ్రెస్ చేతిలో ఓటమిపాలై.. ఆ తరువాత 2014 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై విజయం సాధించినట్లు చెప్పారు. ఆ సమయంలో అంతకుముందు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో శింగరాయకొండలో ఆగిపోయిన హాస్టల్ భవనాలను పూర్తి చేశానన్నారు. హాస్టల్ విద్యార్థులకు ఈ భవనాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. రూరల్ అర్బన్ పథకం కింద రూ.100 కోట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శింగరాయకొండలో అభివద్ధి చేయడం జరిగిందన్నారు. అన్ని గ్రామాలలో రోడ్లు, కాలువలు, స్మశానాలు అభివద్ధి చేశామన్నారు. రామతీర్థం నుంచి తాగునీరు అందించామన్నారు. 2014లో అసెంబ్లీలోకి అడుగుపెట్టి కొండపి నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళుతున్నామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొండేపి నియోజకవర్గానికి చేసిందేమీ లేదని వివరించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దామచర్ల ఆంజనేయులు శాసనసభ్యులుగా, మంత్రిగా నియోజకవర్గాన్ని అభివద్ధి చేశారన్నారు. ఆ తరువాత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అభివద్ధి జరిగిందని వివరించారు. ప్రస్తుతం తెలుగుదేశం-బిజెపి-జనసేన కూటమి ప్రభుత్వంలో కొండపి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేస్తామన్నారు. పాలేరు, మన్నేరు నదుల అభివద్ధితో పాటు సంగమేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసే విధంగా ప్రణాళిక రూపొందించుతామన్నారు. పాలేరు-బిట్రగుంట ఛానల్ అభివద్ధికి కషి చేస్తామన్నారు. శింగరాయకొండ, టంగుటూరు గ్రామ పంచాయతీల్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల శింగరాయకొండలో నీట్, ఐఐటి, ట్రిబుల్ ఐటీ లాంటి కోర్సులతో పాటు డిగ్రీ కూడా ఏర్పాటు చేసి.. అక్కడ ఐదో తరగతిలో విద్యార్థిని గురుకుల పాఠశాలలోకి అడుగుపెడితే ఉద్యోగం తోటే బయటికి వెళ్లాలన్న టార్గెట్‌తో పనిచేస్తున్నామన్నారు. పాకల, ఊళ్లపాలెం మత్స్యకార గ్రామాల్లో సముద్రం ఒడ్డున బీచ్‌ని అభివద్ధి చేసేందుకు పనులు మొదలుపెట్టామన్నారు. జరుగుమల్లి, కొండపి, మర్రిపూడి, పొన్నలూరు, శింగరాయకొండ, టంగుటూరు మండలాల్లో సాగునీరు, తాగునీటి సమస్య లేకుండా చూస్తామని వివరించారు. ప్రతి గ్రామంలో గుంతలు లేని రోడ్డు నిర్మాణం చేసి చూపిస్తామని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కొండపి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వివరించారు.



ప్రధాని మోడీతో మంత్రి స్వామి కరచాలనం (ఫైల్)



బాలకృష్ణ, సిఎం చంద్రబాబుతో మంత్రి స్వామి (ఫైల్)



విద్యాశాఖ మంత్రి లోకేష్‌తో స్వామి (ఫైల్)

వికలాంగులకు అండగా ప్రభుత్వం

మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

ఆత్మన్యూనతకు లోనుకాకుండా, ఆత్మస్థైర్యంతో అనుకున్న లక్ష్యాలు సాధించాలని, వికలాంగులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంత్రి స్వామి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దివ్యాంగుల హక్కులను కాపాడడంతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వికలాంగుల ఫించన్ ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదేనన్నారు. దివ్యాంగ విద్యార్థులకు బ్రెయిలీ పుస్తకాలను విద్యా సంవత్సరం మొదటి లోనే ఇస్తామన్నారు.

వికలాంగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వికలాంగుల సంక్షేమానికి, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వాటిని వినియోగించుకొని ముందుకు వెళ్లాలని కలెక్టర్ ఏ. తమీమ్అన్సారియా పేర్కొన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో కలసి పాల్గొన్నారు. తొలుత జిల్లా వికలాంగులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, జిల్లాలో వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ సందర్భంగా ఈ నెల 2న సుమారు 300 మంది విద్యార్థులకు వివిధ క్రీడా అంశాల్లో పోటీలు నిర్వహించామన్నారు. వికలాంగుల హక్కుల చట్టం జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రత్యేక గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నారాయణ, మెప్మా పీడీ టి. రవికుమార్, చీమకుర్తి ఎస్ఆర్‌కె చెవిటి, మూగ పిల్లల పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి పాల్గొన్నారు. అర్హులైన వికలాంగులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు.



ల్యాప్‌టాప్ అందజేస్తున్న కలెక్టర్ అన్సారియా

అదానీతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలి

- సిపిఎం ఒంగోలు నగర కమిటీ డిమాండ్
- అవినీతి కిలాడీలు ప్రత్యేక సంచిక పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గౌతమ్ అదానీ వద్ద వందల కోట్లు ముడుపులు తీసుకుని ప్రజలపై భారాలు వేసే 30 ఒప్పందాలను కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని సిపిఎం ఒంగోలు నగర కమిటీ డిమాండ్ చేసింది. ప్రజాశక్తి ప్రచురించిన 'అవినీతి కిలాడీలు – రక్షణలో పాలకులు' ప్రత్యేక సంచికను ఒంగోలు నగరంలో మంగళవారం విస్తృతంగా పంపిణీ చేశారు. సిపిఎం ఒంగోలు నగర కమిటీ నాయకులు, కార్యకర్తలు దళాలుగా ఏర్పడి వ్యాపార వర్గాలు వాణిజ్య సంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు, గహ వినియోగదారులకు 2300 పత్రికలను పంపిణీ చేశారు. బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్ కర్నూల్ రోడ్, మంగమూరు రోడ్డు, బండ్లమిట్ట వంటి వ్యాపార వర్గాలు, షాపులు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.రమేష్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఒప్పందం, భూములు, పోర్టులు విశాఖలో డేటా సెంటర్, స్మార్ట్ మీటర్ల కొనుగోలు ఒప్పందాలు గత ప్రభుత్వ కాలంలో రూ.1750 కోట్లు అవినీతికి పాల్పడిన అదానీ బాగోతాన్ని అక్రమాలను వెలికితీసి.. అమెరికా కోర్టులో కేసులు నమోదు చేశారన్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు భారాలు మోపమని చెప్పిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నేడు ఇంధన సర్‌ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలతో వేల కోట్ల రూపాయల భారం మోపిందన్నారు. పెరిగిన భారాలు, అదానీ అవినీతిపై ప్రజలు గళం విప్పాలన్నారు. ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర పాలకులను ప్రజలు నిలదీయాలన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర నాయకులు సయ్యద్ హుస్సేన్, టి. మహేష్, బివి రావు, షేక్ పీరు, కె.శ్రీనివాసరావు, రామకష్ణ, భావన్నారాయణ, దామా శ్రీనివాసులు, విశ్వసేన్, టి.సురేష్ పాల్గొన్నారు.



అవినీతి కిలాడీలు సంచికను అందజేస్తున్న సిపిఎం నేతలు